సమష్టిగా సాగుదాం..
విజయం సాధిద్దాం

- వచ్చే ఎన్నికల్లో విజయం మనదే
- వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్
- ఘనంగా ఎచ్చెర్ల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్

రణస్థలం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఎచ్చెర్ల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి వచ్చినా మనకు 40 శాతం ఓట్లు వచ్చాయని, రానున్న ఎన్నికల్లో పక్కాగా విజయం సాధిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగం కాకుండా, రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు సరికాదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకొని, సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.

50 ఏళ్లకు పింఛన్ ఏది బాబూ

అధికారంలోకి వస్తే 50 ఏళ్లకే పింఛన్ అందిస్తానని చెప్పిన హామీ ఏమైందని సీఎం చంద్రబాబును విజయనగరం మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీలపై నమ్మకం లేకపోవడంతోనే కూటమి మ్యానిఫెస్టోపై పీఎం మోదీ ఫొటో ముద్రించలేదని పేర్కొన్నారు. కూటమి మ్యానిఫెస్టోను ప్రతి గడపకూ తీసుకొని వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని సూచించారు. చంద్రబాబు చెబుతున్న పీ–4 కార్యక్రమం పెద్ద బూటకమని దుయ్యబట్టారు.

కార్యకర్తే పార్టీకి ముఖ్యం

ఇటీవల అన్ని సమావేశాల్లోనూ పార్టీ కార్యకర్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని జగనన్న చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జగన్ చెప్పాడంటే చేస్తాడంతేననే నమ్మకం యావత్ ప్రజల్లో ఉందని తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని, ఇటువంటి తాటాకు చప్పుళ్లకు బయపడిపోమని హెచ్చరించారు. 30 లక్షల మందికి తల్లికి వందనం వేయకుండా చంద్రబాబు ప్రభుత్వం కోత కోసిందని దుయ్యబట్టారు. కార్యకర్తలకు అనునిత్యం అండగా ఉంటానని తెలియజేశారు. కార్యక్రమంలో విజయనగరం పార్లమెంటరీ పరిశీలకుడు కేవీజీ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణరావు, రైతు విభాగం అధ్యక్షుడు గొర్లె అప్పలనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు బొంతు సూర్యనారాయణ, లావేరు ఎంపీపీ లుట్టా అమ్మాజమ్మ ఎంపీపీ ప్రతినిధులు పిన్నింటి సాయికుమార్, మీసాల వెంకటరమణ, రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీలు కాయల వెంకటరమణ, మీసాల సీతంనాయుడు, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు గొర్లె శ్రీనివాసరావు, దన్నాన రాజీనాయుడు, బోర సాయిరాంరెడ్డి, డోల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విజయనగరం మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్


మాట్లాడుతున్న ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్


బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ చూపిస్తున్న నాయకులు

క్లుప్తంగా

మంచినీటి కుళాయిలు ప్రారంభం


కుళాయిలను ప్రారంభిస్తున్న సర్పంచ్ శంకర్

ఎచ్చెర్ల: మండలంలోని ముద్దాడ గ్రామంలో మంగళవారం మంచినీటి కుళాయిలను గ్రామ సర్పంచ్ ముద్దాడ శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుళాయిలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల నిరసన


నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు

జి.సిగడాం: గ్రామస్థాయిలో రోగులకు సకాలంలో వైద్య సేవలను అందిస్తున్న ఆశా కార్యకర్తలు స్థానిక ఆరోగ్య కేంద్ర వద్ద మంగళవారం నిరసన తెలిపారు. ఆశా కార్యకర్తలకు జీతం తక్కువ, పనిభారం ఎక్కువ అవ్వడంతో చాలీచాలని జీతాలతో నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కూటమి నాయకులు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు ముద్దాడ రమణమ్మ, బగాది లక్ష్మి, పాగిరి రమాదేవి, ముద్దాడ రాములమ్మ పాల్గొన్నారు.

పరామర్శ


ముకుందను పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రణస్థలం: మండలంలోని బంటుపల్లి మాజీ సర్పంచ్ పాశపు ముకుంద కాలికి ఇటీవల గాయమైంది. దీంతో విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, విజయనగరం మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్‌లు ఆయనను మంగళవారం పరామర్శించారు. వారితో పాటు వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పరిశీలకులు కేవీజీ సత్యనారాయణ, రణస్థలం మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె శ్రీనివాసరావు ఉన్నారు.

కచ్చితమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ గణపతిరావు

శ్రీకాకుళం పాతబస్టాండ్: కచ్చితమైన ఓటర్ల జాబితా తయారీకి బీఎల్‌వోలు సహకరించాలని శ్రీకాకుళం తహసీల్దార్ ఎస్.గణపతిరావు సూచించారు. భారత ఎన్నికల సంఘం – ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంగళవారం బీఎల్‌వోల శిక్షణ తరగతులు జరిగాయి. వీటిలో భాగంగా శ్రీకాకుళం నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ కేంద్రం 1 నుంచి 50 వరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ శిక్షణ కార్యక్రమం రెవెన్యూ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో గార తహసీల్దార్ ఎస్.చక్రవర్తి, శ్రీకాకుళం తహసీల్దార్ కార్యాలయం సూపరింటెండెంట్ చక్రవర్తి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సర్వే చేయాలి

జి.సిగడాం: గ్రామాల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఇంటింటా సర్వే చేయాలని వైద్యాధికారి బుడుమూరు యశ్వంత్ సూచించారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణంలో మార్పులు వలన పల్లెల్లో ఎక్కువగా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అందువలన ఎక్కడైనా జ్వరాలు ఉంటే తక్షణమే సమాచారం ఇవ్వాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


పార్టీ కండువా వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్ తదితరులు

రణస్థలం: మండలంలోని కొచ్చెర్ల పంచాయతీలో జనసేన నుంచి 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మండల కేంద్రంలోని జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పట్నాన జనార్ధన్, రమణారెడ్డి, బోర సీతయ్య, పట్నాన కృష్ణారెడ్డి, అప్పలనాయుడుతో పాటు పలువురు చేరారు. కార్యక్రమంలో కొచ్చెర్ల మాజీ సర్పంచ్ బస్వ దురుగుబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు పట్నాన అప్పన్న రెడ్డి, ఆ గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి


సీఐటీయూ నాయకుల బైక్ ర్యాలీ

రణస్థలం: కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జూలై 9న చేపట్టనున్న అఖిల భారత సమ్మె జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో పైడి భీమవరం పారిశ్రామికవాడలో బైక్ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. దశాబ్దాలు పాటు కార్మిక వర్గం పోరాడి త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్టుబడి దారి ప్రయోజనాలు కోసం 4 లేబర్ కోడ్‌లుగా మార్చి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాధనంతో నిర్మించుకున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, ప్రభుత్వ రంగ పరిశ్రమలు, రైల్వేలు, బ్యాంకులు, ఎల్ఐసీ, రక్షణ రంగం, గనులు, ప్రకృతి వనరులను కార్పొరేట్ సంస్థలను అప్పగించేందుకు ప్రైవేటీకరణను వేగవంతంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.వి.రమణ, నాయకులు ఎం.అప్పలనర్సయ్య, ఎం.కూర్మారావు, జయరాం, ఎం.ఈశ్వరరావు, పి.రామకృష్ణ, బి.సురేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు


ఎచ్చెర్ల: కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు


రణస్థలం: పాఠశాల సమీపంలో తనిఖీలు చేపడుతున్న పోలీసు సిబ్బంది

రణస్థలం: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జేఆర్‌పురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.అవతారం హెచ్చరించారు. మండల కేంద్రంలోని రామతీర్థాలు కూడలిలో ఉన్న జే.ఆర్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని దుకాణాల్లో సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం మంగళవారం చేపట్టారు. అనంతరం పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టి సిగరెట్, పాన్, గుట్కా వంటి నిషేధిత పదార్థాలు అమ్మరాదని స్పష్టం చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో పోకిరీలు ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీలో ఎస్ఐ ఎస్.చిరంజీవి, వీఆర్వో బలివాడ శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లావేరు పోలీసులు స్కూల్, కాలేజీల పరిధిలో 100 మీటర్లు దూరంలో ఉన్న కిరాణా షాపుల్లో నిషేధిత మత్తు పదార్థాలపై తనిఖీలను నిర్వహించారు. దుకాణాల్లో ఎవరూ పొగాకు సంబంధిత మత్తు పదార్థాలు అమ్మకూడదని స్పష్టం చేశారు.

ఓ మహాత్మా.. ఓ మహర్షి

- వాడవాడలా ఘనంగా వైఎస్సార్ జయంతి
- నివాళులర్పించిన నాయకులు, అభిమానులు


గార: శ్రీకూర్మంలో వైఎస్సార్ జయంతి వేడుకలు


శ్రీకాకుళం అర్బన్: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


లావేరు: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


శ్రీకాకుళంలోని ఏడు రోడ్ల కూడలిలో కేక్ కట్ చేస్తున్న ధర్మాన కృష్ణదాస్ తదితరులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):

రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం వైఎస్సార్ జయంతి పురస్కరించుకొని శ్రీకాకుళం నగరంలోని ఏడురోడ్ల కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో యువజన విభాగం అధ్యక్షుడు మార్పు పృథ్వీ నేతృత్వంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అలాగే రిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎంవీ పద్మావతి, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంవీ స్వరూప్, జిల్లా కార్యదర్శి గేదెల పురుషోత్తం, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు రౌతు శంకరరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముంజేటి కృష్ణమూర్తి, సాధు వైకుంఠరావు, జెడ్పీటీసీ రుప్ప దివ్య, పిల్లల రామకృష్ణ, చిట్టి జనార్ధనరావు, అంబటి శ్రీనివాసరావు, వైవీ శ్రీధర్, ఎన్ని ధనుంజయరావు, ఎంఏ బేగ్, పొన్నాడ రుషి, మండవల్లి రవి, టి.కామేశ్వరి, గుంట జ్యోతి, పి.సుగుణారెడ్డి, అంధవరపు రమేష్, మూకళ్ల తాతబాబు, గుజ్జల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం పాతబస్టాండ్: పేద ప్రజల ఆరోగ్య ప్రదాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టా దామోదరరావు అన్నారు. వైఎస్సార్ జయంతి పురస్కరించుకొని ఏడు రోడ్ల కూడలిలో ఉన్న ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు గొండు నీలాద్రి, లీగల్ సెల్ నాయకులు బత్తిలి శ్యామ్ సుందరరావు, జావన శ్రీనివాసరావు, చీపురు శ్రీకాంత్, డిల్లీశ్వరరావు, తంగి సాయి వంశీ, అనంత పట్నాయకుని విజయ్ కుమార్ రాజ్, మూగి గురుమూర్తి, గౌరీ శంకర్, గేదెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలంలో...

పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. వైఎస్సార్ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని పాత పోలీస్‌స్టేషన్ దగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రణస్థలం మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రెడ్డి విశ్వేశ్వరరావు, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు గురాన మానస, నాయకులు కరిమజ్జి భాస్కరరావు, దన్నాన హరి, దుర్గాశి రామారావు, ముద్దాడ రాజశేఖర్, గొర్లె అప్పలనాయుడు, బవిరి రమణ, మీసాల రామారావు, మహంతి రామసత్యం, మత్స్యకార సంఘ నాయకులు పాల్గొన్నారు.

జి.సిగడాంలో...

మండలంలోని అన్ని పంచాయతీల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదల కోసం ఆయన చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. కార్యక్రమాల్లో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, మండల పార్టీ అధ్యక్షుడు డోల వెంకటరమణ, సర్పంచ్‌లు చందక సతీష్, కంది రమాదేవి, ఎంపీటీసీలు కుమరాపు రమేష్‌నాయుడు, పెద్ది శ్రీనివాసరావు, బూటు అప్పారావు, చిక్కాల ధర్మారావు, నాయకులు కుమరాపు శ్రీనివాసరావు, కుమరాపు రామమూర్తినాయుడు, కుమరాపు అప్పలనాయుడు అదినారాయణ, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పేడాడ శ్రీరామమూర్తి రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వడిశ మహేశ్వరరావు, ఉప సర్పంచ్ పేడాడ శ్రీనివాసరావు, నూకచందు తదితరులు పాల్గొన్నారు.

గారలో...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమాన్ని పేదల చెంతకు తీసుకెళ్లిన ఘనత దివంగత సీఎం వైఎస్సార్‌కు దక్కుతుందని ఎంపీపీ గొండు రఘురామ్, మండల పార్టీ అధ్యక్షుడు పీస గోపి అన్నారు. గార జంక్షన్‌లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు ముంజేటి కృష్ణమూర్తి, యువజన విభాగం అధ్యక్షుడు మార్పు దుర్గాపృథ్వీరాజ్, పీస శ్రీహరిరావు, పుల్లటి నాగేశ్వరరావు, మళ్ల రమణ, మళ్ల నారాయణమూర్తి, రుప్ప శ్రీనివాసరావు, అంబటి చినబాబు, యాళ్ల నారాయణమూర్తి, శీర ప్రభాకరరావు, మార్పు మన్మథ, ఆరంగి సూర్య, వజ్జ వెంకటప్పలనాయుడు, గుజ్జల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీకూర్మంలో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బరాటం నాగరాజు, అంధవరపు బాలకృష్ణమూర్తి, సర్పంచ్ గోరు అనిత తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్లలో...

మండలంలోని కుశాలపురం జంక్షన్ వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షుడు బోర సాయిరాం, జరుగుళ్ల శంకరరావు, మూగి శ్రీరాములు, కొత్తకోట సూర్యారావు, దుంప చిన్నారెడ్డి, కోన సూర్యారావు, పైడి త్రిమూర్తులు, కోటిపాత్రుని శివకుమార్, హరికృష్ణ, అల్లు కన్నబాబు, అంబటి శ్రీనివాసరావు, శీరపు శ్రీరామూర్తి, పైడి వెంకన్నగారిశ్రీను, గొలివి రామకృష్ణ, పైడి పూర్ణచందు తదితరులు పాల్గొన్నారు.

లావేరులో...

మండలంలోని మురపాక గ్రామంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు బాలి శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

శ్రీకాకుళం కల్చరల్: మహానేత డాక్టర్ వైఎస్సార్ తన పాలనతో ప్రజల గుండెల్లో చెరుగని ముద్ర వేసుకున్నారని విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెంటాడ స్వరూప్ అన్నారు. వైఎస్సార్ జయంతి పురస్కరించుకొని వైఎస్సార్ యువజన విభాగం ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మార్పు దుర్గపృథ్వీ, టౌన్ అధ్యక్షుడు మేడేపల్లి భరద్వాజ్, ఇలియాస్ హుస్సేన్, సుంకరి పవన్, షణ్ముఖ్, కార్తీక్, అఖిల్, వరుణ్, సందీప్, ఈశ్వర్, అచ్యుత్, శ్రీనివాస్, అభి, తారక్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎంవీ పద్మావతి అన్నారు. వైఎస్సార్ జయంతి పురస్కరించుకొని శ్రీకాకుళం నగరంలోని పెద్ద మార్కెట్‌లో వైఎస్సార్ వీరాభిమాని అలపాన త్రినాథరెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో పొన్నాడ రుషి, రౌతు శంకరరావు, బుక్కూరు ఉమామహేశ్వరరావు, దుక్క రాజశేఖరరెడ్డి, పి.సుగుణారెడ్డి, కర్రి రంగాజీదేవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్ సేవలు మరువలేనివని యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. టౌన్‌హాల్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు దామోదరరావు, శ్యామ్, గురుమూర్తి, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

శ్రీకాకుళం అర్బన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అంబటి కృష్ణారావు, ఉపాధ్యక్షురాలు కేవీఎల్ఎస్ ఈశ్వరి, ప్రధాన కార్యదర్శి సాయిదుల్లాఖాన్, పార్టీ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు తెంబూరు మధుసూదన్‌రావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పూడి కిరణ్‌కుమార్, మామిడి సత్యనారాయణ, చాన్ భాష, సోడవరం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీకాకుళం పాతబస్టాండ్: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న లీగల్ సెల్ ప్రతినిధులు


ఎచ్చెర్ల: కుశాలపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


జి.సిగడాం: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న శ్రీరామమూర్తి తదితరులు


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం


వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రామ్‌మనోహర్ నాయుడు తదితరులు


గారలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


జి.సిగడాం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు